సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

పొన్నూరులో జగనన్న సురక్ష కార్యక్రమం

చేబ్రోలు: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికే జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు పట్టణంలోని 3, 4 సచివాలయాల పరిధిలోని జండా చెట్టు వద్ద జగనన్న సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచటానికి నవరత్నాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 420 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. పొన్నూరు మున్సిపల్ స్పెషలాఫీసర్ పి.వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, మున్సిపల్ ఆర్ఐ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, ఎంపీపీ భవనం పద్మలీల, వైస్ ఎంపీపీ అంబటి రాఘవయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ సైపుల్లా, దాసరి నారాయణరావు, ఇందేటి వెంకటసుబ్బయ్య, బొద్దులూరి రంగారావు, షేక్ మాము తదితరులు పాల్గొన్నారు.


నంబూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ పి రత్నం, సర్పంచ్ నంబూరు జ్యోతి

పెదకాకాని మండలంలో.....

పెదకాకాని: సంక్షేమానికి సంపూర్ణ భరోసా జగనన్న సురక్ష కార్యక్రమమని నంబూరు గ్రామ సర్పంచ్ నంబూరు జ్యోతి అన్నారు. పెదకాకాని మండలంలోని నంబూరు, తక్కెళ్ళపాడు గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. నంబూరులో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబూరు జ్యోతి తహసీల్దార్ పి.రత్నం ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అలాగే తక్కెళ్ళపాడు సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో బివి మల్లేశ్వరరావు పాల్గొని లబ్ధిదారులకు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబూరు పంచాయతీ కార్యదర్శి షేక్ సుభాని, ఈ ఓ పి ఆర్ డి రామాంజనేయులు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27వ డివిజన్‌లో...

గుంటూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని నగర మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం 27వ డివిజన్ నల్లపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈఈ కె శాంతిరాజు, ఎస్ఎస్ ఆనంద్‌కుమార్, నోడల్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్, రంగా, ఏవీ నాగవేణి, వార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు చార్జి లేకుండా ధ్రువీకరణ పత్రాలు

ప్రత్తిపాడు: సర్వీసు చార్జీలు లేకుండా ఉచితంగా ధృవీకరణ పత్రాలను అందించడం జరుగుతుందని ఎంపీడీవో ఏ శ్రీరమ్య అన్నారు. మండల పరిధిలోని గనికపూడిలోని గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. టోకెన్లు జారీ చేసిన లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. గ్రామ సర్పంచ్ మొహమ్మద్, తహసీల్దార్ సిద్దార్థ, ఈవోపీఆర్డీ మోషె, ఎంఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పుల్లడిగుంట సర్పంచ్ పర్వీన్ సుల్తానా, వింజనంపాడు సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సుజాతలు హాజరయ్యారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గోపికృష్ణ, ఎంపీడీవో జి శేషగిరిరావు, డీటీ వెంకట్రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





ప్రజా సంక్షేమాన్ని కోరే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య
- నంబూరులో గడప గడపకూ మన ప్రభుత్వం


బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

పెదకాకాని: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. పెదకాకాని మండలంలోని నంబూరు గ్రామంలో మూడవరోజు శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రజలు పొందుతున్న పథకాల లబ్ధికి సంబంధించిన బ్రోచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో తుల్లిమిల్లి శ్రీనివాసరావు, సర్పంచి నంబూరు జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు షేక్ లతీఫ్,ఎంపీడీఓ బీవీ మల్లేశ్వరరావు, మండల జేసీఎ కన్వీనర్ చాగంటి మురళీమోహన్‌రెడ్డి,స్థానిక నాయకులు వుయ్యూరు సతీష్‌రెడ్డి, భీమవరపు కృష్ణారెడ్డి, మందాళ శివారెడ్డి, షేక్ దండిబాబు, జొన్నల అవినాష్‌రెడ్డి , సయ్యద్ సుబాని, జొన్నల కరుణాకర్‌రెడ్డి, పలువురు అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమానికి కృషి

చేబ్రోలు: వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతాంగ సంక్షేమానికి కృషి చేయాలని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతలకు అన్ని విధాల అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నారన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడవల్లి పద్మావతి, కార్యదర్శి రామారావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్లు పంపిణీ

పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 2022–23 సంవత్సరంలో రైతు భరోసా కేంద్రాల ఇచ్చిన 14 ట్రాక్టర్లను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. రానున్న ఖరీఫ్ సీజనకు రైతులకు అవసరమైన బీపీటీ 5204 వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వర రావు, ఎంపీపీ భవనం పద్మలీల, బొద్దులూరి రంగారావు, లంకపోతు పిచ్చి రెడ్డి, దాసరి నారాయణ రావు, కుర్రా పాములు, ఏడీఏ వి.రామకోటేశ్వరి, పొన్నూరు, చేబ్రోలు ఏవోలు వెంకట్రామయ్య, బి శ్రీనివాస నాయక్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

చేబ్రోలు: రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన పొన్నూరు పట్టణ పరిధిలోని నిడుబ్రోలు రైలు స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. తెనాలి వైపు నుంచి బాపట్ల వైపు వెళ్తున్న ట్రైన్‌లో శనివారం తెల్లవారుజామున ప్లాట్ ఫాం నెంబరు 1 వద్ద గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారిపడ్డాడు. రైల్వే సిబ్బంది గుర్తించి తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉన్న సుమారు 40సం.లు వయుస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని 108 వాహనం ద్వారా గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రత్తిపాడు: ప్రమాదవశాత్తూ చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ప్రత్తిపాడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ప్రత్తిపాడుకు చెందిన మెరుగుమల్లి యల్లమంద (40) గతంలో ఆటో నడుపుకుంటూ జీవనం సాగించాడు. ఇటీవల కొద్ది రోజులుగా ఇంటివద్దనే ఉంటున్నాడు. శుక్రవారం ప్రత్తిపాడు రక్షిత మంచినీటి చెరువు గట్టుపై కూర్చున్న యల్లమంద ప్రమాదశాత్తూ చెరువలోనికి పడిపోయాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ పంచాయతీ సిబ్బంది సాయంతో మృతదేహాన్ని బయటకు తీయించి, పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

పెదనందిపాడు: పేకాట శిబిరం పై దాడి చేసి ముగ్గురుని అదుపులోకి తీసుకున్నట్లు పెదనందిపాడు ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వరగాని గ్రామంలో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని ఎస్ఐ తన సిబ్బంది తో దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2,265 నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు.

ప్రైవేటు వెంచర్లకు అనుమతులు తప్పనిసరి

గుంటూరు రూరల్: నగరపాలక సంస్థ పరిధిలో ప్రైవేట్ వెంచర్లు లేదా లేఅవుట్లు తగిన అనుమతులతోనే ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే పట్టణ ప్రణాళిక అధికారులు తొలగింపు చర్యలు తీసుకుంటారని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం 16వ డివిజన్ బొంతపాడులో అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న లే అవుట్‌ని తనిఖీ చేసి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వెంచర్లు అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, పట్టణ ప్రణాళిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



సంక్షిప్తంగా..

ఎన్జీరంగా వర్సిటీలో కారుణ్య నియామకాలు

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో కారుణ్య నియామకాలకు అనుమతి కలిగిన వారికి నియామక పత్రాలను అందజేసినట్లు విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఎ. విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగర శివారుల్లోని లాంఫాంలోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కారుణ్య ప్రాతిపదికన రెండు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, రెండు క్లాస్ 4 పోస్టుల నియామక పత్రాలను అందజేయటం జరిగిందన్నారు.

నేడు డాక్టర్ వైఎస్సార్ జయంతి

గుంటూరు రూరల్: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం ఉదయం మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని బ్రాడీపేట నందున్న ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10–30 గంటలకు డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి, భారీ కేక్‌ను కట్‌చేయనున్నట్లు తెలిపారు.

మంచాలలో నేత్ర పరీక్షలు

మంచాల(చేబ్రోలు): చేబ్రోలు మండలం మంచాల గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చందు వెంకట సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 42 మందికి నేత్ర పరీక్షలు చేశారు.

చలపతి ఫార్మశీలో శిక్షణ తరగతులు

గుంటూరు రూరల్: ముడి పదార్థాలను టాబ్లెట్స్ రూపంలో మార్చడాన్ని పెల్లెటీషన్ అంటారని చలపతి ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శుక్రవారం లాం నందున్న చలపతి ఫార్మశీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న నేషనల్ హాండ్స్ ఆన్ ట్రైనింగ్ పెల్లెటైజేషన్ అండ్ ఫిల్మ్‌ఫార్మర్ టెక్నిక్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ తదితర రాష్ట్రాలనుంచి 66 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చేబ్రోలు: చేబ్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకట సుధీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. చేబ్రోలు, నారాకోడూరు, మంచాల, కొత్తరెడ్డిపాలెం, పాతరెడ్డిపాలెం, గుండవరం, గొడవర్రు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు













